నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ఫారెస్ట్ అధికారిపై చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కొమటిచేను గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న డిప్యూటీ 'ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్‌పై దాడి చేసిన రాంటెంకి శివరాంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంగారాం తెలిపారు. కోమటిచేను వద్ద శివ చికెన్ సెంటర్ వద్ద పొయ్యిల కట్టెలు కుప్పగా ఉండడంతో గమనించిన డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ శివరాంను అడగగా దాడికి ప్రయత్నించి, దుర్భాషలాడి విధి నిర్వాహణలో ఉన్న అధికారిపై దాడి చేసిన చేశాడని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా ఫారెస్ట్ ఆఫీసరే తనపై దాడి చేశాడని, సైకిల్‌పై వచ్చిన వ్యక్తి నాకు కట్టెలు అమ్మగా కొనుగోలు చేశానని, ఫారెస్ట్ ఉద్యోగినంటూ వచ్చి కట్టెలు ఎక్కడివి అంటూ కట్టెతో కొట్టాడని, దీంతో రక్తపు గాయమైందని రాంటెంకి శివరాం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

హాకి క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-మందమర్రి



భూపాలపల్లిలో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్‌లో సింగరేణి గోల్డ్ మెడల్ గెలుపొందింది. హాకీ జట్టులో పాల్గొన్న మందమర్రికి చెందిన ఎస్ శివ కృష్ణ సీనియర్ మైనింగ్ సర్దార్ కె కె -5, ఎస్ కిరణ్ బదిలీ వర్కర్ కెకె -5 క్రీడాకారులను జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జీఎం మనోహర్ ప్రశంస పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, కేకే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఆర్కే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, క్రీడల గౌరవ అధ్యక్షుడు ఎం.కార్తీక్, సంధ్యారాణి సీఎంఓఏఐ ట్రెజరర్, అధికారులు పాల్గొన్నారు.

పదవి దక్కేదెవరికో..?

- మార్కెట్ కమిటీలను రద్దు చేసిన ప్రభుత్వం
- ఈ పదవులు దక్కించుకునేందుకు పావులు
- ఇన్‌ఛార్జి మంత్రి, ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహుల చక్కర్లు
- నామినేటెడ్ పోస్టుల కోసమూ తీవ్ర ప్రయత్నాలు



శాసనసభ్యుడి తర్వాత రెండో ముఖ్యమైన పదవి మార్కెట్ కమిటీ చైర్మెన్. ఈ కమిటీలకు రైతుల్లో చాలా ప్రాముఖ్యత ఉంటుంది. వీటిని దక్కించుకునేందుకు అనేక మంది ఆసక్తి కనబరుస్తుంటారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడం.. అనతికాలంలోనే కొన్ని మినహా అనేక నామినేటెడ్ పదవులను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇలా మార్కెట్ కమిటీలను సైతం ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రస్తుత పాలకవర్గాలు పదవులు కోల్పోయారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 18మార్కెట్ కమిటీలు ఉండగా ఇందులో 10 మార్కెట్ కమిటీలను ఇప్పటికే ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరో ఎనిమిదింటిని కూడా త్వరలోనే రద్దు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించి ఒకటి, రెండు రోజుల్లోనే ఉత్తర్వులు రానున్నట్లు అధికారవర్గాలు చెబుతుండటం ఆసక్తికరంగా మారింది. ఇది వరకు పదవులు వచ్చాయనే ఆశతో ఉన్న వారికి ప్రభుత్వ నిర్ణయం నిరాశను మిగల్చగా..కొత్త వారు మాత్రం వాటిని దక్కించునేందుకు ఆసక్తి కనబరుస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. ఇందులో కొన్ని మినహా.. అనేక పోస్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇన్నాండ్లు ఆయా పోస్టుల్లో పదవులు అనుభవించిన అనేక మంది అధికారాన్ని కోల్పోయారు. జిల్లాల పరిధిలో మార్కెట్ కమిటీ పదవులు చాలా కీలకంగా ఉంటాయి. వీటిని రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం నియమించేందుకు వీలుంటుంది. గతంలో మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ఉండేవి కావు. శాసనసభ్యులు, లేదంటే ఇన్‌ఛార్జీ మంత్రుల సహకారంతో రిజర్వేషన్లతో సంబంధం లేకుండా వారికి ఇష్టం వచ్చిన వారికి పదవులు కేటాయించే వారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కొలువు దీరిన బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీల్లోనూ రిజర్వేషన్లు అమలు చేసింది. ఈ పదవుల్లో మహిళలకు సైతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. దీంతో ఆయా కమిటీలకు ప్రభుత్వం కేటాయించే రిజర్వేషన్ ప్రకారం ఆయా వర్గాల వారిని నియమించేందుకు ఆస్కారం ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఈ పదవులను దక్కించుకునేందుకు అనేక మంది ఆశావహులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

పదవులపై ఆశతో..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 18 మార్కెట్ కమిటీలు ఉండగా వీటిలో ఇప్పటి వరకు పది కమిటీలను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో ఆదిలాబాద్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనూర్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, చెన్నూర్, మంచిర్యాల, కుభీర్, లక్షెట్టిపేట కమిటీలు రద్దు కాగా.. మరో ఎనిమిది మార్కెట్ కమిటీలైన బోథ్, జైనథ్, భైంసా, నిర్మల్, సారంగపూర్, ఖానాపూర్, జన్నారం, బెల్లంపల్లి కమిటీలను మాత్రమే మినహాయించింది. వీటిని సైతం తర్వలోనే రద్దు చేయనున్నట్లు తెలిసింది. దీంతో ఈ కమిటీ పదవులు దక్కించుకునేందుకు ఎక్కడికక్కడ ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలకు చాలా ప్రాధాన్యం ఉండటంతో ఈ పదవులు పొందేందుకు నాయకులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఏండ్లుగా కాంగ్రెస్ జెండా మోసి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడిన నాయకులు ఈ పదవులు దక్కుతాయని ఆశతో ఉన్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సఖ్యతగా ఉంటూ వీటిని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట ఇన్‌ఛార్జీ మంత్రిని కలుస్తున్నారు. వీరి ద్వారానే ప్రభుత్వానికి ప్రతిపాధనలు వెళ్లనుండటంతో అధికార పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న నాయకులు వీరి వద్దకు పరుగులు తీస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. వీటితో పాటు గ్రంథాలయ చైర్మెన్‌తో పాటు కార్పొరేషన్ పదవుల కోసం సైతం ఇప్పట్నుంచే తీవ్ర ప్రయత్నాలు చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఇది వరకు కొన్ని కార్పొరేషన్ పదవులు ఉమ్మడి జిల్లాకు వరించిన సందర్భాలు ఉండటంతో వీటి కోసమూ ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రభుత్వం సైతం నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని యోచిస్తుండటంతో త్వరలోనే ఉమ్మడి జిల్లాలో పదవుల పందేరం ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.



సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

వచ్చే నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కావడంతో మండలంలోని నాగోబా దేవస్థానం వద్ద ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్, అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి దర్బార్ హాల్‌లో ప్రజలతో సమావేశం, పొదుపు సంఘం మహిళలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానికోసం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని డీఆర్డీఓ కిషన్‌కు ఆదేశించారు. ఆలయం వెనుక ఉన్న హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాగోబా పూజకు వెళ్లే దారిలో బారికేడ్ ఏర్పాట్లు తదితర జాగ్రత్తలపై ఎండోమెంట్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా హీరాపూర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద రూ.ఒక కోటితో స్మృతి వనానికి సీఎం భూమిపూజ చేయనున్నారు. దానితో ముత్నూర్ నుంచి కేస్లాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మెస్రం నాగనాథ్, కాంగ్రెస్ నాయకుడు ఎండీ.మసూద్, ఈఈ భీమ్‌రావ్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.సీఎం దృష్టికి

తాగునీటి సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ-జైనూర్

తొమ్మిది నెలలుగా తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని భీమారం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ 7వ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన బోరు బావి విద్యుత్ మోటర్ చెడిపోవడంతో పాటు అందులో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్ బోరు బావిలో ఇరుక్కుపోయిందన్నారు. ఫలితంగా నీటి సరఫరా నిలిచిపోయిందని కాలానికి చెందిన నైతం రాజబాబు, శంకరయ్య, ఆలం మొగిలి, బాపు, రమేష్ తెలిపారు. బోరుబావిలో ఇరుక్కుపోయిన విద్యుత్ మోటార్ బయటకు తీసి మరమ్మత్తులు చేసి నీటి సరఫరాను ప్రారంభించాలని కోరారు. కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్‌ను కలిసిన ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఈ కారణంగా తాగు నీటితో పాటు కుటుంబ అవసరాల కోసం దూర ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో ఏర్పడిన నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపించాలన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని రాళ్లపేట వద్ద కాగజ్‌నగర్ వైపుకు వెళ్లే రోడ్డుపై ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ నుండి మంచిర్యాల వైపుకు పని నిమిత్తం టీఎస్ 20 డి 3594 అనే నెంబర్ గల ఆటోలో వెళ్తుండగా రాంపూర్ గ్రామ సబ్‌స్టేషన్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న దుర్గం ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబసభ్యులకు కూడా సమాచారం అందించగా వారు ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు. కాగా డ్రైవర్ వెంకటేశ్ అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడపడంతోనే అదుపుతప్పి ఆటో బోల్తా పడినట్టు, అజాగ్రత్తగా ఆటో నడిపి ప్రమాదానికి కారణమైన వెంకటేశ్‌పై తగు చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కాంగ్రెస్‌లో మాజీ వైస్ ఎంపీపీ చేరిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్‌కి మరో షాక్ తగిలింది. ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు పార్టీని వీడుతూ అధికార కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇటీవల డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బాయిన్‌వార్ గంగారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సన్నిహితుడు, దీపాయిగూడ గ్రామానికి చెందిన పోతారెడ్డి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సమక్షంలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దుర్గం రాజేశ్వర్, జైనథ్ జెడ్పీటీసీ అరుంధతి వెంకట్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, బోనం మల్లయ్య, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక ప్రభుత్వానికి సమ్మెతో బుద్ధి చెప్పాలి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు



నవతెలంగాణ-నిర్మల్

కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి సమ్మెతో బుద్ధి చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను అనుసరిస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయిన కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులు తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించడానికి అంగీకరించడం లేదన్నారు. సమ్మె హక్కు కాలరాస్తూ, పీఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేయడమే గాక పెట్టుబడిదారుల లాభాల కోసం 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చి శ్రమ దోపిడికి పాల్పడుతుందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించారని, కేంద్ర ప్రభుత్వ స్కీంలకు ప్రభుత్వ నిధుల కోత పెడుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదని, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ప్రధాన సమస్యలను బీజేపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. కేంద్రం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేల్లి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకుర్ తిరుపతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, జి.కిషన్ కుమార్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజమణి, లలిత, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుజాత, జిల్లా అధ్యక్షులు చంద్రకళ, మధ్యాహ్న భోజన పథకం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాధ, గ్రామపంచాయతీ యువజన జిల్లా అధ్యక్షులు నరసయ్య, నాయకులు పోశెట్టి, బాసర త్రిబుల్ ఐటీ అధ్యక్షులు పీరాజీ, కార్యదర్శి సాయిలు, విద్యుత్ స్టోర్ హమాలి రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాజమణి పాల్గొన్నారు.

ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి : తుడుం దెబ్బ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఫిబ్రవరి 2న మండల పర్యటనకు రానున్న సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఆదివాసుల సమస్యలను విన్న వించనున్నట్లు తుడుం దెబ్బ నాయకులు పుర్క బాపురావ్ అన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో అమర వీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు, అమరవీరుల స్థూపం వద్ద ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి ఆదివాసులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు భారత్, పటేల్ ఇంద్రు, పూజారి చాకటి నాగోరావ్ పాల్గొన్నారు.

తేజపూర్ ప్రభుత్వ భూములను రక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కుశాన రాజన్న



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాంకిడి మండలంలోని తేజపూర్ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములు వెంచర్లుగా మారుతున్నాయని, వాటిని రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూషాన రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ముసుగులో బడాబాబుల అండదండలతో ఇష్టారాజ్యంగా వెంచర్లు వేస్తున్నారని, తేజపూర్ శివారులో నోటిఫైడ్ విలేజ్ ఉండగా వెంచర్లు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు కుమ్మక్కై గ్రామంలో అమాయకులైన ప్రజలను మోసం చేస్తూ అతి తక్కువ ధరకే ఫ్లాట్లు అమ్మతాయని నమ్మబలికి వెంచర్లు వేయడానికి సిద్ధమయ్యారని, గ్రామంలో ఉన్న భూమిని చదును చేసుకుని ఫ్లాట్లు తీయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దీన్ని తాము సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారన్నారు. వెంటనే అక్రమ కబ్జాదారు సదరు భూమిని వ్యవసాయ భూమిగా నమ్మించడానికి ట్రాక్టర్లతో చదును చేశారన్నారు. ఈ భూమి కబ్జా కాకుండా చూడాలని కోరారు. రాజకీయ నాయకులు అండదండలతో ఇటువంటి సంఘటనలు జిల్లాలు అనేకం జరుగుతున్నాయని వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో పార్టీ తరపున పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, బీఆర్ఎస్ ఓయూ రాష్ట్ర నాయకులు వైరగడి రాజ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్, గొడిసెల కార్తీక్, తేజపూర్ గ్రామ పటేల్ వాడై బాబురావు, గ్రామస్తులు సత్తయ్య, పోచయ్య, హనుమంతు తిరుపతి, రమేష్, రాంచందర్ పాల్గొన్నారు.

లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ చేతుల మీదుగా సోమవారం తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిరిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, డి.నరహరి, ఉపాధ్యక్షులు, పురుషోత్తం, కోఆర్డినేటర్ హరిప్రసాద్, విఠల్, డి.శ్రీనివాస్, లక్ష్మీకాంత్, రాజేందర్, మనోజ్, శంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పీవీటీజీల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి



ఆసిఫాబాద్ : ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద జిల్లాలోని పీవీటీజీల అభివృద్ధి అభివద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి సురేష్‌తో కలిసి వివిధ అధికారులతో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ కుటుంబాలలో ప్రతి సభ్యుడికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు తెరిపించాలని, మహిళలకు స్త్రీ నిధి రుణాలు అందించాలని, ప్రధానమంత్రి కిసాన్ ద్వారా అర్హులందరికీ కార్డులు అందించాలన్నారు. ప్రతి ఆవాస గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, రహదారులకు అనుసంధానం చేస్తూ ప్రతి ఆవాస ప్రాంతానికి అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి వసతి గృహాల నిర్మాణం చేపట్టేందుకు స్థలాల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, విద్యుత్ సరఫరా, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకి ఆధార్ కార్డు జారీ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, ఆయుష్మాన్ భారత్ పథకం కింద హెల్త్ కార్డులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాల రూరల్ సీఐ అశోక్



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల రూరల్ సీఐగా ఆకుల అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ టి.సంజీవ్ ఎంజెడ్-1ఆఫీస్‌కు బదిలీ కాగా సీసీఆర్బీ రామగుండంలో పని చేసిన అశోక్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐని పలువురు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

డ్రామాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మస్కాపూర్ విద్యార్థులు

నవతెలంగాణ-ఖానాపూర్

డ్రామాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మస్కాపూర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మండలస్థాయి ఆంగ్లభాష ఉపాధ్యాయుల అసోసియేషన్ (ఏఎల్‌టీఏ) ఆధ్వర్యంలో సోమవారం ఖానాపూర్ బాలికల పాఠశాలలో నిర్వహించిన డ్రామా పోటీలో మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నందిని, హరిని, నక్షత్ర, శ్రీవల్లి, శృతిలు విద్యా ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రదర్శించిన డ్రామా ఆకట్టుకుంది. అలాగే స్పెల్ విజర్డ్ కేటగిరీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్, ఉపాధ్యాయులు శంకర్, షేఖర్, శ్రీనివాస్, అంజయ్యలు అభినందించారు.

సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం దోడందా గ్రామపంచాయతీ పరిధిలోని జంగున్ భూయారీ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలను, కట్టుబాట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఆదివాసులు చిరుధాన్యాలు పండించేవారని, రాను రాను వాణిజ్య పంటలపై ఆధారపడటం సరి కాదని అన్నారు. జొన్నలు, రాగులు, మినుములు, కొర్రలు, పెసర్లు, సామాలు లాంటి పంటలనేవి అంతరించిపోతున్నాయని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆదివాసులైన మనపై ఎంతైనా ఉందని అన్నారు. కాలానికి అనుగుణంగా కొత్త సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకొని ఏండ్లుగా ఎంతో నియమనిష్టలతో పాటిస్తున్నా, సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోతే వచ్చే తరాలు కాలగర్భంలో కలిసి పోతాయని అన్నారు. జంగుబాయి ఆలయ పరిసరాల్లో నీటి, కరెంటు, వసతి, రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మండలంలో పన్నెండు మంది సర్పంచ్ లను ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, ఎంపీడీఓ మోహన్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని నెమరు వేసుకున్నారు. ఎంపీఓ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించిన అత్యున్నత పురస్కారాలలో మండలంలో ప్రతీ గ్రామపంచాయతీకి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పంచాయతీ సెక్రటరీలు సఖ్యతతో పని చేయడం వల్లే ఉత్తమ మండలంగా పేరు ప్రతిష్టలు వచ్చాయని కొనియాడారు. కలిసి మెలిసి ఉండి పనిచేసుకోవడం వల్లే విజయాలు సాధించామని, అందుకు సహకరించిన సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మెన్‌గా బాణావత్ గోవింద్ నాయక్



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మెన్ నూతనంగా ఎన్నికైన బాణావత్ గోవింద్ నాయక్‌ను బంజారా నాయకులు ఘనంగా పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా వాసులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ తుకారాం, ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్‌రావు, భూక్యా గోవింద్, జనార్దన్ నాయక్, రాంజీ నాయక్, జాదవ్ అశోక్, విఠల్, తనాజీ, రాము, భిక్షపతి, గణేష్, రవి, రోహిదాస్, బాబు సింగ్ పాల్గొన్నారు.

మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డిని సోమవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కలిశారు. ఇటీవల భారీ వర్షాలతో తెగిపోయిన సిరాల ప్రాజెక్టు విషయమై, డోడర్న, హిప్నెల్లి చెరువులకు నిధుల మంజూరు చేయాలని కోరారు. గుండెగాం బాధితులకు తక్షణమే పునరావాసాన్ని కల్పించాలని కోరారు. సచివాలయంలో మంత్రితో అరగంటకు పైగా ఎమ్మెల్యే పటేల్ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. సిరాల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి, టెండర్లు నిర్వహించి, సత్వరమే పనులు పూర్తయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు, పిప్రే లిఫ్ట్ ఇరిగేషన్, బెల్‌తరోడా చెరువు ఇతర దెబ్బతిన్న చెరువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత బడ్జెట్లో తమ నియోజకవర్గానికి సాగునీటి రంగంపై నిధులు కేటాయించాల్సిందిగా కోరారు.

పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ



నవతెలంగాణ-ఉట్నూర్

పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య ఉద్యేశమని వెడ్మ బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు అక్షయ్ పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చేందుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ అన్నదాన కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు ఉన్నారు.

పోలీస్ డ్యూటీ క్రమశిక్షణతో కూడిన ఉద్యోగం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలీస్ డ్యూటీ అనేది క్రమశిక్షణతో కూడిన ఉద్యోగమని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బందికి లాఠీ డ్రిల్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, రైట్‌గేర్ ఎక్విప్‌మెంట్ వినియోగంపై అవగాహన, టియర్ గ్యాస్, గ్యాస్‌గన్ వినియోగం, సిబ్బంది ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్‌పై తదితర అంశాలపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసు సిబ్బంది విధుల్లో నూతన పద్ధతులను, నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రిజర్వు సిబ్బంది పాల్గొని, వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది కార్డన్ అండ్ సర్చ్ చేయు విధానం, బీవీపీ బందోబస్తు సమయంలో నిర్వహించే తీరు, అధునాతన ఆయుధాల వినియోగం, సంఘవిద్రోహశక్తులపై పోరాటం తదితర అంశాలపై శిక్షణ అందిస్తూ, సిబ్బంది ఒకరికొకరి మధ్య స్నేహభావం పెంపొందించే దిశగా ఈ వార్షిక శిక్షణా మొబిలైజేషన్ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలియజేశారు. సమాజంలో పోలీసులకు ప్రత్యేక స్థానం ఉందని వాటికి కారణం సమాజం కోసం పోలీసులు చేసే కఠోర శ్రమ, పోలీసుల క్రమశిక్షణ చర్యల ద్వారా లభించిందని గుర్తు చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే సంఘటన స్థలాలకు చేరుకునే విధంగా సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తమై విధులను నిర్వర్తించాలని సూచించారు. సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని వాటిని త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు ఏ.నవీన్, టి.మురళి, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్లు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ మంత్రి పి.నర్సారెడ్డి మృతి

- సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురి సంతాపం



నవతెలంగాణ-నిర్మల్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పి.నర్సారెడ్డి(92) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. నర్సారెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన భౌతిక కాయానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, బీఆర్ఎస్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నర్సారెడ్డి నేపథ్యం..

నర్సారెడ్డి స్వస్థలం నిర్మల్ జిల్లా మలక్‌చించోలి గ్రామం 1931, సెప్టెంబర్ 22న జన్మించారు. ఇతను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ, ,ఎల్ఎల్‌బి పట్టా పొందాడు. చిన్న తనంలో భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ పని చేశారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్‌ను విముక్తి చేసే పోరాటంలో సైతం పాల్గొన్నారు. 1971 నుంచి 1972 మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన మృతి పట్ల జిల్లాకున్న అనుబంధంతో పాటు, కాంగ్రెస్‌కు తీరని లోటు నెలకొంది.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి పెన్షన్ మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి పెన్షన్ మంజూరు చేయాలని సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవిని, యువజన కాంగ్రెస్ అంసెబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి కోరారు. ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామానికి చెందిన వేముల రాజన్న, స్వప్న దంపతుల కొడుకు బన్నీ గత కొన్నేండ్లుగా ఒకటే కిడ్నీతో బాధపడుతున్న బాలుడికి ఫించన్ మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో నీలోఫర్ ఆస్పత్రిలో వైద్యులు చికిత్స చేసి ఎడమ కిడ్నీని తొలగించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ చికిత్స కోసం వారికున్న రెండు ఎకరాలపై అప్పు చేశారని తెలిపారు. ప్రతి నెల వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సి ఉండగా ఆర్థిక ఇబ్బందులతో ఐదు నెలలుగా వెళ్లలేకపోతున్నట్లు, కొడుకు పరిస్థితి ఏమవుతుందోనని వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్స ఉచితంగానే అందిస్తున్న వారం రోజులు హైదరాబాద్ లో ఉండటానికి రక్త పరీక్షలు, స్కానింగ్, మందులకు పదివేలకు పైగా ఖర్చు అవుతుందని తెలిపారు. వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. వారి కుటుంబ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆ బాబుకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

డ్రీమ్ సొసైటీ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ



నవతెలంగాణ-ఖానాపూర్

డ్రీమ్ సొసైటీ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి రైతు వేదికలో సాగునీటి పొదుపు పద్ధతులు, నీటి బడ్జెట్ ప్రాదాన్యత, జీవనోపాదులపై మహిళలకు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి రాజేందర్‌రెడ్డి, డ్రీమ్ ప్రాజెక్టు మేనేజర్ ప్రణీతలు మాట్లాడుతూ ఖానాపూర్, కడెం మండల రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు వాటర్ బడ్జెట్ గురించి, సహజ వనరుల యాజమాన్య పద్ధతుల గురించి, జీవనోపాదుల గురించి, వ్యవసాయ అనుబంధ, వ్యవసాయేతర జీవనోపాదుల గురించి, సాగు నీటి పొదుపు పద్ధతులు, నీటి బడ్జెట్ ప్రాదాన్యతల గురించి శిక్షణ ఇచ్చారు. ఎంపిక చేసిన కుట్టుమిషన్ కుడుతున్న మహిళలకు టైలరింగ్ కిట్స్ అందజేశారు. అదేవిధంగా ఎంపిక చేసిన రైతులకు రేయిన్ పైప్‌లను అందించారు. ఎంపిక చేసిన పసుపు రైతులకు పసుపు పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై ముఖ్యంగా ఎకో స్ప్రింక్లర్ ప్రాముఖ్యత, ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి యాజమాన్య ఆవశ్యకత చాలా అవసరమని అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకొని అధిక దిగుబడులు వచ్చేలా నూతన పద్ధతులను అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల కోఆర్డినేటర్ చిన్నయ్య, కడెం మండల కోఆర్డినేటర్ సంధ్య, సత్తనపల్లి గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలను తక్షణం పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూసంబంధ, ఆసరా ఫించన్లు, ఉపాధి, విద్యా, వైద్యం, తదితర సమస్యలపై దరఖాస్తుదారులు అదనపు కలెక్టర్‌కు అర్జీలను అందజేశారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ గణపతి, ఆర్డీఓ స్రవంతి, మైనారిటీ సంక్షేమాధికారి రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని కారేగాం గ్రామపంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని కారేగాం గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం ఎంపీడీఓ సురేష్ బాబు, ఎంపీఓ అమీర్‌ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మహిళ మహారాష్ట్రలో చనిపోతే ఇక్కడ చనిపోయినట్లు తప్పుడు మరణ ధృవీకరణ పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జారీ చేశారని వారు ఆరోపించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రబింద్రాలో విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ పరీక్ష



నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని రబింద్రా ఉన్నత పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి టాలెంట్ పరీక్షను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి పెరుగుతుందని అలాగే జ్ఞాపకశక్తి మెరుగవుతుందని పేర్కొన్నారు. మూఢనమ్మకాల పట్ల అవగాహనతో పాటు శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని అన్నారు. సుమారు 80 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజావాణి ఫిర్యాదులను ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్‌లకు అర్జీలు అందజేశారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించాలి



నవతెలంగాణ-నిర్మల్

నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి, పోలీసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జీలను అందజేశారు. సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసులు అండగా, స్నేహా భావంతో ఉండాలని తెలిపారు. శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సాయం కావాలనుకున్నా వారు పోలీసు స్టేషన్‌లో నిర్భయంగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనుమానస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని లేదా జిల్లా వాట్సప్ నెంబరు 8712659599కు సమాచారం తెలియజేయాలని సూచించారు.

అవార్డు గ్రహీతకు కళాశాల సిబ్బంది సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉత్తమ అధ్యపకుడిగా పాటిల్ నాగోరావ్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం అభినందనీయమని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోవ విఠల్ అన్నారు. సోమవారం కళాశాలలో తెలుగు ఉపన్యాసకుడిగా విద్యాబోధన అందిస్తున్న పాటిల్ గణతంత్ర దినోత్సవ వేడుకల రోజు కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఆయనకు సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అవార్డు గ్రహీత విద్యార్థులకు పాఠాలతో పాటు జీవిత పాఠాలను కూడా బోధించి వారి ఉన్నతికి కృషిచేస్తున్నారని అన్నారు. నిరంతర అధ్యయనంతో ఎన్నో చక్కని విషయాలను విద్యార్థులకు చెబుతూ వారిలో ఆత్మవిశ్వాసం కల్గిస్తున్నారని గుర్తుచేశారు. విద్యా బోధనలో తనదైన శైలిలో విద్యార్థులకు అర్థం అయ్యేవిధంగా పాఠాలు చెప్పడంతో విద్యార్థుల పరీక్ష ఉత్తీర్ణతకు తోడ్పడిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు గౌతమ్ కాబ్లే, బాలజీ, మహేశ్వరి, శివరాజ్, నారాయణరెడ్డి, సుధాకర్, వినోద్, దేవిచంద్, హబీబ్, ప్రమోద్, శిల్ప, సృజన, శశుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

లెనిన్ శత వర్ధంతి వారోత్సవాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి వారోత్సవాలను సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి మార్క్సిజాన్ని సుసంపన్నం చేసిన వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చాపిలె సాయికృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బీజేపీని ఒంటరిని చేసి ఓడించడమే తక్షణ కర్తవ్యమని అన్నారు. లెనినిస్టు విప్లవ ఎత్తుగడలతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, సభ్యులు లక్ష్మి, సురేఖ, మంజుల పాల్గొన్నారు.

దుప్పిని హతమార్చిన నింధితులకు రిమాండ్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఈ నెల 25న సిర్పూర్ రేంజ్ పరిధిలోని చీలపెల్లి బీట్ యార్డ్‌లో నలుగురు వ్యక్తులు చుక్కల దుప్పిని హతమార్చిన విషయం తెలిసిందే. చుక్కల దుప్పిని హతమార్చిన నలుగురు నింధితుల్లో ప్రధాన నింధితుడు ఎండీ షాకీర్ పరారీలో ఉండగా మిగతా ముగ్గురు దుర్గం సునీల్, దుర్గం సాయి, చెల్ల రాములును అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సిర్పూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఎదుట హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్టు అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు.



సాధన సూరులకు సన్మానం



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పట్టణ పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్ నివాసంలో కరీంనగర్ ఇల్లార్‌కు చెందిన పద్మశాలి సాధన సూరులు బత్తుల కార్తీక్ స్వామి, మామిడాల ప్రభాకర్ స్వామిలను సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సాధన సూరులు అంతరించి పోతున్న అబ్బురపరిచే మహేంద్రజాల ప్రదర్శనలు ఇస్తూ జీవనం సాగిస్తారని తెలిపారు. వీరికి పద్మశాలి బంధు మిత్రులు కానుకలు ఇచ్చి సత్కరించడం సాంప్రదాయన్నారు. వీరికి మరింతమంది ముందుకు వచ్చి కానుకలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

వార్డుసభ్యులకు సన్మానం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని చొప్పన్‌గూడ గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులను సర్పంచ్ సిడాం అన్నిగ సోమవారం ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం వార్డు సభ్యులు ఎంతో కృషి చేసి సహకరించారని, ఈ నెల 31న సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండడంతో సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-వాంకిడి

రోడ్డు పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ విమలాబాయి అన్నారు. సోమవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వాంకిడి నుండి కమానకు బీటీ రోడ్డు, సర్కెపెల్లి, రోహినిగూడ, తమేళ, కొసార గ్రామాలకు చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సరిగా లేకపోవడంతో పనులను వేగవంతం చేయాలని ఆమె కోరారు.

ఎస్పీఎం గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఓదేలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిల్లు పున:ప్రారంభమై ఆరేండ్లు కావస్తున్నా ఇప్పటికీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించలేదన్నారు. జేకే యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను అమలు చేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. మిల్లులో ప్రమాదాలు జరిగితే కనీసం ప్రాథమిక చికిత్స చేసే సౌకర్యం లేదని, ఇప్పటికీ 197 మంది పర్మినెంట్ కార్మికులను విధుల్లోకి తీసుకోలేదన్నారు. దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకపోతే ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టడంతో ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ఇక్కడ కూడా పార్టీలకతీతంగా కలిసికట్టుగా పోరాడి ఎన్నికలు నిర్వహించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావచ్చని సూచించారు.

31 నుంచి పోచయ్య స్మారక కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వసాకె పోచయ్య జ్ఞాపకార్థం స్మారక కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్టు సెండె ప్రశాంత్ తెలిపారు. ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు పోటీలుంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. మొదటి బహుమతి రూ.10001, రెండో బహుమతి రూ.5001, మూడో బహుమతి రూ.3001 అందిస్తామన్నారు. కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోవలక్ష్మి, జెడ్పీటీసీ అజయ్ కుమార్, ఎంపీపీ విమలాబాయి, సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, సర్పంచ్ బాపురావు, కమాన ఎంపీటీసీ ప్రవీణ్ హాజరుకానున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 809601974, 9392029853ను సంప్రదించాలని సూచించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- 44శాఖలకు గాను పదింటికే పరిమితమైన చర్చ
- అధికారుల సమాధానాలపై సభ్యుల అసంతృప్తి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ప్రభుత్వం మారడంతో జిల్లాలో ఉన్న జడ్పీ చైర్మన్‌తో సహా ఇద్దరు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతిపక్ష నాయకులు కావడం నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే కావడంతో ప్రభుత్వంపై ఎటువంటి విమర్శలు లేకుండా సాగింది. అధికారుల తీరుపై సభ్యులు పెదవి విరుస్తూ సర్వసభ్య సమావేశం కొనసాగింది. మొత్తం 44 శాఖలకు గాను 10 శాఖలపై చర్చకు సమావేశం వేదికయింది. జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ మాట్లాడుతూ రైతులకు పత్తి ధర నష్టపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసే విధంగా సర్క్యులర్ తీసుకువచ్చినట్లు తెలిపారు. దీని ప్రకారం అధికారులు ఎవరైనా అధిగమిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ప్రతి విభాగం పరిధిలో జరిగే పనికి అంచనాలు తయారు చేయాలని పనిని కూడా అంచనా నిధులతో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వాటి విధివిధానాలపై మంగళ, బుధ, గురు వారాల్లో జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు వేర్వేరుగా పంచాయతీ సెక్రటరీలతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను భాగస్వాములను చేస్తూ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అడ ప్రాజెక్టు కట్టకు కాల్వలకు సంబంధించి నివేదిక తయారు చేశామని, ఫిబ్రవరి 2వ తేదీన ఉమ్మడి జిల్లాకు రానున్న ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దండే విటల్ మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయంలో ప్రజా ప్రతినిధులను లెక్కచేయకుండా అధికారంలో లేని గతంలో ఏ పదవి చేపట్టని వారికి జిల్లాలో ప్రాధాన్యత ఇస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. ప్రజా ప్రతినిధులకు తెలియకుండా ఈజీఎస్ ప్రతిపాదనలు సిద్ధం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మీ మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో టెండర్ పూర్తయి ప్రారంభోత్సవం జరుగుతున్న పనులకు కూడా నియోజకవర్గంలో రహదారులు భవనాలు శాఖ అధికారులు తమకు తెలియజేయడం లేదని, ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం లేదంటూ సమాధానం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కింద వందల కోట్లు ఖర్చుపెట్టినప్పటికీ అధికారుల అలసత్వంతో పథకం వృధా అవుతుందన్నారు నల్లాలకు ట్యాపులు బిగించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ నూతన జిల్లాల్లో మంచి భవనాలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందనడంతో సభలోని స్థానిక ప్రజాప్రతినిధులు అంతా చప్పట్లు కొట్టారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ పథకాలు సరిగ్గా వినియోగించుకోవాలన్నారు. మిషన్ భగీరథ తెచ్చినప్పటికీ ప్రజలకు ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలోని అందవెల్లి బ్రిడ్జి, పెంచికల్‌పేట పెద్దవాగు అప్రోచ్ రహదారికి అవసరమైన సహకారం అధికారులకు అందిస్తామని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. అందవెల్లి బ్రిడ్జి వద్ద పనులు ఆగిపోవడంపై అధికారులను ప్రశ్నించారు. వెంటనే పనులు ప్రారంభించేలా ఆదేశించాలని సూచించారు. జెడ్పీటీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో మండలంలో కొలాం కుటుంబాలకు వచ్చిన ఇండ్లకు సంబంధించి సమాచారం ఇవ్వలేదన్నారు. అడ ప్రాజెక్టు కట్ట కుంగిపోయి 18 నెలలు పూర్తయినప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దహేగాం జెడ్పిటిసి రామారావు మాట్లాడుతూ జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ కాలువ తవ్వారని అక్కడ బ్రిడ్జి వేయలేదని రానున్న రోజుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు కొంచవెల్లి, కలవాడ ప్రధాన రహదారిపై పాత రోడ్డుపై నూతన బీటీ నిర్మాణానికి అటవీ అధికారులు అడ్డంకి చెప్పకూడదని కోరారు. రెబ్బెన జడ్పిటిసి సంతోష్ మాట్లాడుతూ గోలేటి రిజర్వాయర్ టెండర్ పని ప్రారంభించాలన్నారు. కిష్టాపూర్‌కు వేసే రహదారి నాణ్యత లోపంతో కొనసాగుతుందని దానిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. తన మండల పరిధిలో జరుగుతున్న పనులకు సంబంధించి సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ అడవి పందులతో రైతులు నష్టపోతున్నారని, అటవీ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని లేదా నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానాలు చెప్పడంతో పాటు ఎప్పటిలోగా పెండింగ్ పనులు పూర్తి చేస్తామనేది సభ ముఖంగా వెల్లడించారు. ఏది ఏమైనా ప్రతిపక్ష నాయకులతో జరిగిన సమావేశమైనప్పటికీ మొదటి సమావేశం కావడం ప్రభుత్వం కొలువుతీరి రెండు మాసాలు కూడా కాకపోవడంతో సాదాసీదాగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్, జిల్లా పరిషత్ సీఈవో రత్నమాల, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, జడ్పిటిసిలు ఎంపీపీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బొర్కడే హేమంత్



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కాంగ్రెస్‌లోకి అర్షద్‌హుస్సేన్ !

- బీఎస్పీ నాయకుడి కీలక నిర్ణయం
- కాంగ్రెస్ అధిష్టానంతో సంప్రదింపులు పూర్తి
- అదే బాటలో పలువురు సర్పంచ్‌లు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎన్నికల జాయినింగ్ కమిటీ ఛైర్మెన్, సిర్పూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అర్షద్‌హుస్సేన్ కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయన ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపినట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నిలిచిన అర్షద్‌హుస్సేన్ ఇపుడు కాంగ్రెస్‌లో చేరుతాడనే ప్రచారం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. 2021కు ముందువరకు భారత రాష్ట్ర సమితిలో ఉన్న అర్షద్, అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో వచ్చిన విభేదాల కారణంగా ఆ పార్టీని వీడారు. అదే ఏడాది బహుజన సమాజ్ పార్టీలో చేరారు. కోనేరు కోనప్ప ఓటమే తన లక్ష్యమంటూ పలు సందర్భాలలో ఆయన వ్యాఖ్యానించారు. బీఎస్పీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఒప్పించి సిర్పూరు(టి) నియోజకవర్గం నుండి పోటీ చేయించడంలో అర్షద్ కీలకపాత్ర పోషించారు. ఆర్ఎస్‌కు మద్దతుగా ఒక వర్గాన్ని అర్షద్ ఏకతాటిపై నడిపించి సఫలీకృతులయ్యారు. ఆర్ఎస్పీకి సన్నిహితంగా ఉండే అర్షద్ పార్టీ మారాలనే నిర్ణయాన్ని తీసుకోవడంలో అంతరార్థం ఏమిటో అనే చర్చ సాగుతోంది. తాను పార్టీ మారే విషయాన్ని కూడా ఆర్ఎస్పీకి అర్షద్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల నియోజకవర్గానికి ఆర్ఎస్పీ వచ్చి పలు కార్యక్రమాలు చేపట్టినా వీటికి అర్షద్‌హుస్సేన్ దూరంగానే ఉన్నారు. ఈ విషయమై అర్షద్‌హుస్సేన్‌ను సంప్రదించగా ఇపుడే తన నిర్ణయాన్ని చెప్పబోనని తెలిపారు.



బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్‌హుస్సేన్

అదే బాటలో పలువురు సర్పంచ్‌లు

కాగా కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురు సర్పంచ్‌లు కూడా ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు మండలాలకు చెందిన ఒకరిద్దరు సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. త్వరలోనే పలువురు సర్పంచ్‌లు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్‌రావుతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఎఐఎంఐఎం ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు. స్థానిక ఆర్‌బి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లో 11 ఏండ్లుగా పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఈ పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ముబీన్, కార్యదర్శి జావీద్ మల్లాస్, కమిటీ సభ్యులు అబిద్ ఖాద్రి, ఎండి నియాజుద్దీన్, ఎండి నయీం, సయ్యద్ సాదిక్ పాల్గొన్నారు.

ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- డీఐఈఓ నైతం శంకర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి మూడు దశలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈఓ) నైతం శంకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలోని అన్ని సెంటర్ల సీఎస్, డీఓ ప్రాక్టికల్ పరీక్షల అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి మూడు విడుతల్లో జిల్లాలో నిర్వహించనున్న ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇప్పటికే విధులను కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 23 సెంటర్లను ఏర్పాటు చేశామని, జనరల్ విద్యార్థులు 2816, వొకేషనల్ విద్యార్థులు 1546 మంది పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఫిబ్రవరి 16 సమ్మెపై కదిలిన కార్మిక సంఘాలు

- అధికారులకు సమ్మె నోటీల అందజేత.. పోస్టర్ల ఆవిష్కరణలు



డీఎంహెచ్ఓకు సమ్మె ఇస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశ వర్కర్లు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ డిమాండ్ల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా చేపడుతున్న ఫిబ్రవరి 16 సమ్మెను విజయవంతం చేయాలంటూ సీఐటీయూ, ఏఐటీయూసీలతో పాటు వాటి అనుబంధ సంఘాలు ఆయా విభాగాల బాధ్యులకు సమ్మె నోటీసు అందజేశాయి.

డీఎంహెచ్ఓకు ఆశలు

జిల్లా వైద్యాధికారి తుకారం బట్‌కు ఆశ వర్కర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అధ్యక్షతన సమ్మె నోటీస్ అందజేశారు. ఆశ వర్కర్లు సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప, జిల్లా కార్యదర్శి పద్మ నాయకులు సుజాత, భాగ్య, భారతి, సక్కుబాయి, లలిత, స్వరూప, సుమలత పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణమాచారి ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16 నాటి సమ్మెలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్‌తో పాటు ఇతర ఉద్యోగ, కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీకి కనువిప్పు కలిగే విధంగా సమ్మె ఉంటుందన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం పూనుకోవాలన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బంద్, సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మాయ పాల్గొన్నారు.

సమ్మె వాల్ పోస్టర్ విడుదల

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే ఆల్ ఇండియా సమ్మె పోస్టర్ జిల్లా కేంద్రంలోని హమాలి కార్మికులతో కలిసి మార్కెట్ యార్డ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ వెలిగిపోతుందంటూ బీజేపీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గడచిన పదేళ్లలో ఎన్నో రకాల కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మేల్కోవాలని రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధించాలన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, రెబ్బెన మండల అధ్యక్షుడు అరికిల్ల స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, కార్మికులు శ్రీనివాస్, దివాకర్, మోహన్, కొమురక్క, ప్రకాష్, తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.



కర పత్రాలు, పోస్టర్లను విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సోమవారం గోలేటిలోని సింగరేణి పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను 11వ మెన్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి రవిప్రసాద్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబునాయక్ సింగరేణి పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం కమిటీ ఆధ్వర్యంలో డి.రవిప్రసాద్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలి

నవతెలంగాణ-జైపూర్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెల్లాలని కాంగ్రెస్ నాయకుడు గడ్డం వంశీకృష్ణ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో మండల ఇన్‌ఛార్జి జూలంపల్లి సృజన్‌కు సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నియామక పత్రం అందజేశారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేసినవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుతో పాటు పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను సోషల్ మీడియా ద్వార ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని సూచించిన ఆయన మీడియా ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టిన సృజన్‌కు కాంగ్రెస్ మండల నాయకులు కిరణ్, సతీష్, ప్రశాంత్, నవీన్ శుభాకాంక్షలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని ధర్మారావుపేట, కొండాపూర్ యాప యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. ధర్మారావుపేట యూత్ గ్రామ అధ్యక్షుడిగా రాంపల్లి సదానందం, ఉపాధ్యాక్షులుగా గుమ్ముల రాహుల్, రాంపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శిగా తస్నీరు మహేశ్, కార్యదర్శిగా చిలువేరి శేఖర్లను ఎన్నుకున్నారు. కొండాపూర్ గ్రామ అధ్యక్షుడిగా ఒల్లెపు నరేశ్, ఉపాధ్యాక్షులుగా ఒల్లెపు రాము, ప్రధాన కార్యదర్శిగా పోడేటి చందు, కార్యదర్శిగా కుడిమేత తిరుపతిలను ఎన్నుకోగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనుకుల రాకేశ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వతి మల్లేశ్, గోపు శ్రీనివాస్, గుమ్ముల నరేశ్, కొప్పుల శంకరయ్య, జంగిలి రమేశ్, తిరుపతి, గణేశ్, చారి, మహంకాళి చెండె నవీన్ పాల్గొన్నారు.

విపత్తు కార్యక్రమాలపై అవగాహన



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఎన్డీఆర్ఎఫ్ బృందం విపత్తుల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విపత్తు రెస్క్యూలను చేసే విధానాలపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ భోజన్న, విజయవాడ ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ బిటన్ సింగ్, ఓరియంట్ కంపెనీ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ చికిత్సకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తాండూర్

ప్రాణాపాయ స్థితిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రెండు నెలల శిశువుకు వైద్యం కోసం యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు రూ.26 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పోలవేణి రవీంద్ర కుమారుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేపించుకోవడానికి డబ్బు లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నా విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా దాతల సహాయ సహకారాలతో రూ.26 వేలు విరాళాలు సేకరించి సోమవారం రవీంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జీవన్ కుమార్, రోషన్, ప్రణీత్ పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు



నవతెలంగాణ-తాండూర్

జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం తాండూర్ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాటీ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశు వైద్య నిపుణుడు భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యజమానులకు పెంపుడు కుక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ప్రతి యజమాని తమ పెంపుడు కుక్కలకు విధిగా టీకాలు వేయించాలన్నారు. పెంపుడు కుక్కలు వీధి కుక్కల వెంట తిరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రేబిస్ ప్రాణాంతకమైన వ్యాధి అని తెలిపారు. పెంపుడు కుక్కలను బయటికి తీసుకెళ్ళేటప్పుడు వాటి నోరు మూసి ఉండేలా మౌత్ గార్డ్ పెట్టాలన్నారు. ఈ రోజు 12 పెంపుడు కుక్కలకు టీకాలు వేసినట్టు తెలిపారు. ఆయనతోపాటు అగ్గు నరేష్ పశు వైద్య సహాయకుడు, దుర్గం కళ్యాణ్, గోపాల్ గౌస్ ఉన్నారు.

ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి



నవ తెలంగాణ-మందమర్రి

మందమర్రిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మండల అధికారి శశికళకు సోమవారం వినతి పత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం చెన్నూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల సతీష్ బాబు, వేముల శ్రీనివాస్ మందమర్రిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే 15కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల, బెల్లంపల్లి నుండి ఫైర్ ఇంజన్ రావడంతో ప్రమాద తీవ్రత మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందన్నారు. ఇటీవల జనవరి 22న బజారులోని సెలూన్ షాప్ దగ్ధమవుతుండగా వెంటనే స్పందించిన స్థానికులు మంటలు ఆర్పారు కాని ఫైర్ ఇంజన్ అంతా అయిపోయాక వచ్చిందని, పట్టణంలోనే ఉండి ఉంటే క్షణాల్లోనే ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఉండాలంటే మందమర్రిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు.

నేడు జంతు సంక్షేమ పక్షోత్సవాలు

నవతెలంగాణ-జన్నారం

జంతు సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని మండల పసి వైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జంతు ప్రేమికులు వారి పెంపుడు జంతువులను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 లోపు ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి తీసుకువచ్చి ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలను వేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని జంతు ప్రేమికులు, పెంపుడు జంతువుల యజమానులు అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన ఉండాలి

• మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

ప్రజలు పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఆర్డీఓ వి.రాములు వివిధ శాఖల అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని అన్నారు. 2016లో జిల్లా ఏర్పాటు అనంతరం ఇప్పటి వరకు 2012 నుంచి 2022 వరకు వివిధ కేసులలో 447 మంది బాధితులకు రూ.4 కోట్ల 75 లక్షల 44 వేల 750 పరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు మందమర్రి మండలం ఎర్రగుంటపల్లెలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మూసి వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దండేపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం అప్రోచ్ రోడ్ పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యాచార నిరోధక చర్యలు, నిబంధనలు తెలిపే విధంగా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో 3 రోజులలోగా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 30, 31 తేదీలలో సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీరాజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, ఆరోగ్య, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, రాజస్వ మండల అధికారి పర్యవేక్షించాలని, ఆయా మండలాల తహసీల్దార్ల సమన్వయంతో గ్రామసభల వివరాలు అందిరికీ తెలిసే విధంగా నిర్దిష్ట సమయానికి ముందు నుండి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేశం, బచ్చల అంజయ్య, కె.సత్యనారాయణ, రేగుంట లింగయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డి.మాధవన్, ఎం.సరోజ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నస్పూర్



అదనపు కలెక్టర్ రాహుల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ మెస్ ఛార్జీలు, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సంబంధించిన మెస్ ఛార్జీలు సమారు రూ.6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని, ఇప్పటివరకు వాటిని విడుదల చేయలేదని అన్నారు. గత ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో విడుదల చేయాలని కోరిన ఫలితం లేకుండా పోయిందని, అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హస్టల్స్ నడుపుతున్నారని, దీనివల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదని ఆరోపించారు. అలాగే గత ఆరు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో రూ.7200 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాసర, ఉమెన్ యూనివర్శిటీ, వ్యవసాయ యూనివర్శిటీలకు వీసీలను నియమించాలని, ప్రభుత్వం రాష్ట్ర యూనివర్శిటీలకు నూతన వైస్ ఛాన్సలర్స్ నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చిందని, ఈ నోటిఫికేషన్‌లో రాష్ట్రంలో ప్రధానమైన యూనివర్శిటీలు అయిన బాసర ఐఐఐటి, ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా యూనివర్శిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు నోటిఫికేషన్లో నియమకాలపై స్పష్టత లేదన్నారు. బాసర విద్యార్థులు తమ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం రెగ్యూలర్ వీసీ కావాలని ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల శిథిలావస్తలో ఉందని, దాదాపుగా 300 మంది విద్యార్థులు చదువుతున్నారని, నూతనంగా ఐటీఐ కళాశాల నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఈదూనూరి అభినవ్, సత్యనారాయణ, దినేష్, రాజు, నాయకులు రామ్‌చరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జైపూర్

మండల పరిదిలో విద్యుత్ లైన్ మర్మత్తు పనుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు. ఈ సంధర్భంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జైపూర్, ఇందారం, కుందారం, పౌనూర్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులకు పోటీలు



నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్పెల్ విజార్డ్ పోటీలలో రిషిత ధర్మారావుపేట పాఠశాల, ధరణి మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. డ్రామాలో దేవాపూర్, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల టీం, కస్తూర్బా పాఠశాల విద్యార్థుల టీంలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి, చౌదరి, ఎల్టా కన్వీనర్ అహ్మద్ పాషా. కోకన్వీనర్ అరుణ కుమారి, కోఆర్డినేటర్ పుష్పలత పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు విడుదల

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని షెట్‌పల్లి శివారు గోదావరితీరంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ పంప్ హౌజ్ ఏరియాలో సింగరేణి యాజమాన్యం వంతెన నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిందని షెట్‌పల్లి సర్పంచ్ మేడి రవి తెలిపారు. గ్రామ శివారుల్లో నిర్మించిన స్మశాన వాటికతో పాటు గోదావరి వైపు గ్రామస్థుల రాకపోకలకు అనుగుణంగా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరగా యాజమాన్యం స్పందించిందని తెలిపారు. ఈ మేరకు వంతె నిర్మించేందుకు సింగరేణి యాజమాన్యం రూ. 21 లక్షల నిధులు విడుదల చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందని పేర్కొన్నారు.

క్రీడాకారులకు దుస్తులకు పంపిణీ

• హాకీలో గోల్డ్ మెడల్స్ జట్లకు సత్కారం



నవతెలంగాణ-నస్పూర్

క్రీడా వార్షిక సంవత్సరం 2022-2023 శ్రీరాంపూర్ ఏరియా ఇంటర్ డిపార్ట్ మెంటల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ క్రీడలలో శ్రీరాంపూర్ ఏరియా నుంచి కంపని స్థాయి వివిధ పోటిలలో పాల్గొన్న ఉద్యోగులకు, ఉద్యోగినిలకు క్రీడా దుస్తులను శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. క్రీడాకారులు అందరు సంస్థ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కోలిండియా హాకీ పోటిలలో గోల్డ్ మెడల్ సాధించిన సింగరేణి జట్టులోని శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. సీనియర్ క్రీడాకారులు యువ క్రీడాకారులను ప్రోత్సహించి కోలిండియా పోటిలలో సింగరేణి స్థాయిని ఇనుమడింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఎస్ఓ టు జీఎం రఘు కుమార్, ఐకె ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం శ్రీనివాస్, డీజీఎం(ప) పి అరవింద రావు, ఏజెంట్లు గోపాల్ సింగ్, ఏవీ రెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఆర్కే-5 గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్, హాకీ కెప్టెన్ తోట సురేష్ పాల్గొన్నారు.

సీసీసీ టెంట్ హౌజ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నస్పూర్

సీసీసీ టెంట్ హౌజ్ అసోసియేషన్ ఎన్నికలు సీసీసీలోని నర్సయ్య భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఎన్నికల్లో సీసీసీ మున్సిపాలిటీ పరిధిలోని టెంట్ హౌజ్ సంబంధించిన సభ్యులందరూ పాల్గొని అధ్యక్షుడిగా దాసరపు రవి, ఉపాధ్యక్షుడిగా మల్క రాజేశం, కోశాధికారి గా ఎండీ అల్తాఫ్‌ను ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన సభ్యులకు సిసిసి నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని టెంట్ హౌజ్ సంబంధించిన సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



నవతెలంగాణ-జన్నారం

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ఇంగ్లీషు భాష ఫోరం మండల అధ్యక్షుడు దాముఖ కమలాకర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని పలు జడ్పీ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఇంగ్లీషు విజార్డ్, డ్రామా పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం కే.జనార్దన్, బాధ్యులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతి, శ్రీనివాస్, మణెమ్మ, యం.నర్సయ్య, అంకూస్, సురేష్ పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా గుడిపేట్ ప్రీమియర్ లీగ్ పోటీలు



నవతెలంగాణ-హాజీపూర్

లగిశెట్టి గోపాల్ రామక్కల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు లగిశెట్టి రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం గుడిపేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గుడిపెట్, నంనూర్ గ్రామాలకు చెందిన 5 టీమ్‌లు పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో గుడిపేట్ ఎలెవన్, గుడిపేట్ టీమ్‌లు పాల్గొన్నాయి. చివరి మ్యాచ్‌లో ఇరు జట్ల స్కోర్ సరిపోవడంతో సూపర్ ఓవర్ ద్వారా విజేతలను నిర్ణయించారు. ఉత్కంఠగా సాగిన పోటీలో గుడిపేట్ టీమ్ గెలుపొందింది. విజేతలకు లగిశెట్టి రాజయ్య షీల్డ్‌తో పాటు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్సై తిప్పని సుధాకర్, ముడిమడుగుల శ్రీనివాస్, కందుల రమేష్, కిలిషెట్టి మురళి, సిందం భరత్‌లు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మల కొలువు



నవతెలంగాణ-మందమర్రి

లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువును సోమవారం ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు సవిత మనోహర్ అధ్యక్షతన బొమ్మల కొలువును ఇల్లందు క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శారద బలరాం సి అండ్ ఎండీ, కళ్యాణి ఎన్‌వీకే శ్రీనివాస్ డైరెక్టర్ ఓపీ అండ్ పా పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక నృత్యాలు నాటికలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆటల పోటీలు ముగ్గులు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాధా కుమారి సంజీవరెడ్డి జీఎం శ్రీరాంపూర్, భవాని బసివిరెడ్డి ఎస్టీపీపీ జీఎం, కావ్య క్లబ్ సెక్రటరీ, శ్రీవాణి జాయింట్ సెక్రెటరీ, కవిత ట్రెజరర్, ఊర్మిల గేమ్స్ సెక్రటరీ, సుప్రియ, సుల్తానా పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

• డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-జైపూర్

యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండలంలోని మిట్టపల్లిలో నిర్వహించిన ఇన్విటేషన్ వాలిబాల్ టోర్నమెంట్ ముగింపు సమావేశంలో ఆదివారం రాత్రి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం ద్వార చెడు వ్యసనాలకు దూరమవుతారన్నారు. సుమారుగా 300 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పోటీపడగా మిట్టపల్లి జట్టు ప్రథమ స్థానంలో నిలువగా పెగడపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సంధర్భంగా అడిచెర్ల లింగయ్య, దుర్గం లింగయ్య, కుమ్మరి రాజశేఖర్, కామెర మనోహర్ విజేతగా నిలిచిన మిట్టపల్లి జట్టుకు నగదు బహుమతితో పాటు ఏకరూప దస్తులు, బూట్లు, వాలిబాల్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రమేష్, నగేష్, లింగయ్య, తిరుపతి రాజ్, బాపు, లడ్డు, లోకేష్, పవన్, శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.

జంతు సంక్షేమ పక్షోత్సవాల గోడప్రతులు విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల గోడ ప్రతులను, కరపత్రాలను జిల్లా జెడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణ, ఎమ్మెల్సీ దండే విటల్, కలెక్టర్ బోర్కడ హేమంత్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో మనకు కనిపించే జంతువుల సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జంతు రవాణ నిబంధనలు, గోవధ నిషేధ చట్టం, వీధి కుక్కల పట్ల వ్యవహరించాల్సిన తీరు, జంతు హింస నివారణ చట్టం లాంటి అంశాలపై పక్షోత్సవాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరిగేల నాగేశ్వరరావు, జెడ్పీటీసీలు సంతోష్, రామారావు, అజయ్, ఎంపీపీలు సౌందర్య, శ్రీదేవి, పశు వైద్య అధికారి డాక్టర్ మురళి కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

ఆదిలాబాద్

మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

అటవీ జంతువుల బాధితులకు పరిహారం అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అటవీ జంతువైన అడవి పంది దాడిలో మరణించిన కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మోర్లే గౌరబాయి కుమారుడు గణపతికి ఎమ్మెల్యే హరీష్ బాబు, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రీవాల్‌తో కలిసి పరిహారం చెక్కు జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి పంది దాడిలో గౌరబాయి చనిపోవడం బాధ కలిగించిందన్నారు. అయితే అటవీ విస్తీర్ణం పెరిగితే జంతువులు బయటికి రాకుండా ఉంటాయని, అడవి జంతువులు పెరిగితే జీవవైవిధ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు అటవీ జంతువులకు హాని చేయకూడదని కోరారు. బాధితులకు రూ.2,50,000 చెక్కు, బాండ్ రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, కౌటాల ఎఫ్‌బీఓ ప్రభాకర్, సర్పంచ్ శ్రీనివాస్, వసంతరావు పాల్గొన్నారు.

యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఉపాధి కల్పనా అధికారి రవికృష్ణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పీఎంకేకే కార్యాలయంలో కృషి విజ్ఞాన్ సొసైటీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ ఆఫీసర్, హెచ్ఆర్, ఆఫీస్ బాయ్ లాంటి నాలుగు రకాల 67 ప్రైవేటు ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవితంలో ఒక నిర్దేశించిన లక్ష్యాన్ని ఎన్నుకొని దానికోసం నిరంతరం కృషి చేయాలన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం వస్తుందన్నారు. జాబ్ మేళాలో 47 మంది హాజరు కాగా దీని ద్వారా 13 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరమణ, నితీష్, ప్రణయ్ కుమార్, కంపెనీ ప్రతినిధులు కొమురయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

అయ్యక్ భీమన్న జాతర మహోత్సవాలు



నవతెలంగాణ-రెబ్బెన

కుమురం భీం జిల్లా తిర్యాణి మండలంలోని జెండాగూడ గ్రామంలోని అయ్యక్ భీమన్న దేవస్థానంలో ఈ నెల 29 నుండి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతర మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆదివాసీ సంఘం చైర్మెన్ ఆత్రం అనంత్‌రావు తెలిపారు. సోమవారం అయ్యక్ భీమన్న జాతర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవం అయ్యక్ భీమన్న జాతరను అనాది కాలం నుండి ఇప్పటివరకు మూడు సంవత్సరాలుగా పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, తిర్యాణి జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌తో పాటు పలువురు అధికారులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొంటారన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ఐటీడీఏ పీఓ



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం టాకిగూడ గ్రామానికి చెందిన నగేష్ తనకు బోరుబావి మంజూరు చేయాలనీ, నేరడిగొండ మండలం వాగ్దారి గ్రామానికి చెందిన జె రామారావు ఉపాధి కల్పించాలని, బేల మండలం సైదపూర్ గ్రామానికి చెందిన జి. థాయ్ తనకు రైతుబంధు ఇప్పించాలని, జైనూర్ మండలం ఉషేగావు గ్రామానికి చెందిన అన్నపూర్ణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని అర్జీలను పీఓకు ఇచ్చారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ కనక భీంరావు, ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీఎచ్ఓ సందీప్, ఆర్‌సీఓ గంగాధర్, , ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో వ్యక్తికి ఏడేండ్ల జైలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

హత్య కేసులో నిందితుడికి ఏడేండ్ల జైలు శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై కే.సాగర్, కాగజ్‌నగర్ సబ్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ తెలిపిన వివరాల ప్రకారం.. 2022 సంవత్సరంలో కాగజ్‌నగర్ గుంటూరు కాలనీకి చెందిన మునిగల సదానందంపై సర్‌సిల్క్ కాలనీకి చెందిన ఉయ్యాల గోపి హత్య చేసిన నేరంపై కేసు నమోదైంది. హత్య నేరం రుజువు కావడంతో నేరస్తుడు ఉయ్యాల గోపికి సెక్షన్ 302 ఐపీసీ ప్రకారం, ఏడేండ్ల జైలు శిక్ష విధించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

పెండింగ్ డైట్ స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ జాఫర్



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, యూనివర్శిటీలకు గత జూన్ నుండి డైట్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయలేదని తక్షణమే డైట్ బిల్లును విడుదల చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కుమురం భీం జిల్లా అధ్యక్షులు షేక్ జాఫర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె భవనాలలో గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ వసతిగృహాలు కొనసాగుతున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్ని రంగాల్లో విద్యారంగం వెనుకబడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తాము భావిస్తున్నామని, గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలు అమలు చేయలేదని వెంటనే వాటిని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న సంక్షేమ వసతిగృహాలకు మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా చెల్లించాలని కోరారు. విద్యార్థులకు అందిస్తున్న కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. గురుకులాల మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరారు. జీఓ నెంబర్ 55 వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వసాకె సాయికుమార్, జిల్లా కమిటీ సభ్యులు నితీష్, నవీన్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు. ఈ విషయమై సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు అనేక ఏండ్లుగా ఎదుర్కొంటున్న రిజర్వేషన్ సమస్య బీసి-డీ నుండి బీసీ-ఏలోకి మార్చిన జీఓ నెంబర్ 15కు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం వెంటనే అమలు చేసి ముదిరాజ్‌లను ఆదుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో ముదిరాజులకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ముదిరాజ్ భవవ నిర్మాణానికి ప్రభుత్వం నిర్మించి(ట్రస్ట్ లతో సబందం లేకుండా) జాతికి అంకితం చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో ముదిరాజ్ భవనం రూ. రెండు కోట్ల నిధులు కేటాయించాలన్నారు. జీవనోపాధి కోసం ప్రత్యేక మార్కెట్ యార్డ్ కోల్డ్ స్టోరేజ్‌ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కో కన్వీనర్ అల్లుడు జగన్, స్టేట్ కోఆర్డినేటర్ బొక్క శ్రీను, ఉప్పర వేణి రంజిత్, బొజ్జ నారాయణ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సలేందర్ శివయ్య, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార వేణి రాము, సంతోష్, ఆదిలాబాద్ ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బుట్టి శివకుమార్, దొంతుల ప్రవీణ్, పోచన్న, సుదీర్, కొండ గణేష్, అశోక్ పాల్గొన్నారు.

చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

- శ్రీరాంపూర్ ఏరియా జీఎంకు సర్పంచ్ వినతి



నవతెలంగాణ-జైపూర్

ఇందారం-రామారావుపేట్ మధ్య చెరువు కట్ట మీదుగా నిర్మించిన రోడ్డు పొడవు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని రామారావుపేట్ గ్రామ సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి కోరారు. సోమవారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి నిధులతో రోడ్డు నిర్మించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గని విస్తరణలో భాగంగా రామారావుపేట్ నుంచి సింగాపూర్ మీదుగా నిర్మించిన రోడ్డు మీదుగా రాకపోకలు నిలిపివేయడంతో దూరభారమైనా ఇందారం మీదుగా గ్రామానికి చేరుకోవల్సిన అవసరం ఏర్పడిందని ఆమె తెలిపారు. ఫలితంగా రాత్రి పూట చెరువు కట్ట మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు చీకట్లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్తుల ఇబ్బందుల పట్ల సానుకూలంగా స్పందించిన జీఎం సంజీవరెడ్డి, రోడ్డు పొడవు విద్యుత్ లైట్లు ఏర్పాటుకు అంగీకరించారని సర్పంచ్ సత్యవతి, తిరుపతి తెలిపారు.

చలి తీవ్రత దృష్ట్యా వైద్య శిబిరం



నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో సోమవారం భీంపూర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. నాలుగు రోజులుగా గ్రామంలో చలితీవ్రత జిల్లాలోనే అధికంగా నమోదు అవుతుండటంతో ఉష్ణోగ్రత క్రమంగా పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరుగడంతో వైద్యాధికారి నిఖిల్ రాజ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 121 మందికి రక్తం, షుగర్, బీపీ తదితర పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేసి పలు సూచనలు చేశారు. చలితీవ్రత అధికంగా ఉన్నందున రక్షణ కోసం ప్రజలు ఉన్ని దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం సమయంలో బయటకు రావద్దన్నారు. ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణధికారి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, ఏఎన్ఎం నఫీసా, భాగ్యవతి, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, ఆశ కార్యకర్తలు కవిత, అనుసూయ, రామ్, సాజిద ఉన్నారు.

ఎన్టీఆర్ చౌక్ లోని పండ్ల దుకాణాలను తొలగించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ఫైర్ స్టేషన్‌కు ఆనుకొని ఉన్న పండ్ల దుకాణాలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు బండారి సంతోష్ అన్నారు. ఆ పండ్ల దుకాణాలను తొలగించాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలదేవి, అగ్నిమాపక శాఖ అధికారి కేశవులును కలిసి వినతిపత్రాలను వేరువేరుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైర్ స్టేషన్‌కు ఆనుకొని ఉన్న పండ్ల దుకాణాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. అక్కడ ఉన్న ఓ స్కూల్ నుండి వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు నడిపే వాళ్లకి అక్కడ నిల్చున్నటువంటి ప్రజలకి ఇబ్బంది కలుగుతుందని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అక్కడ ఉన్న ఫ్రూట్స్ షాప్‌లు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు దిలీప్ వైద్య, కుంభోజి ప్రశాంత్, కార్యదర్శి దశరత్ పటేల్, బజరంగ్‌దళ్ యువకులు ప్రశాంత్, నరేందర్, దినేష్, ముత్యాల సురేష్ ఉన్నారు.

సర్పంచ్‌కు ఉపాధ్యాయుల సన్మానం



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని షెట్‌పల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ మేడి రవిని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల, శాలువాలతో సన్మానించారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడి రవి పదవీ కాలాన్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల విద్యార్థుల సమస్యలు, అవసరాల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి సహకరించిన సర్పంచ్ రవికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అవసరాల మేరకు పాఠశాల ఆవరణలో స్టేజీ నిర్మించి ఇవ్వాలని కోరగా అప్పటికప్పుడు స్పందించిన ఆయన స్టేజీ నిర్మాణపు పనులు ప్రారంభించారని తెలిపారు.

రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమం ద్వార నివాసాల్లో పెంచుకుంటున్న కుక్కలకు విధిగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని స్థానిక పశువైద్యులు రాకేష్ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో గల పశువైద్య శాలలో ప్రత్యేక కార్యక్రమం ద్వార కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరుగుతందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిదిలో గల సధ్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం డాక్టర్ రాజమణి, మనోజ్ వైద్య శిభిరం నిర్వహించారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 101 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. అందులో ఎనిమిది మంది విద్యార్థినులకు రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. రక్తహీనతతో ఉన్న విద్యార్థులకు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స నిర్వహిస్తామని వైద్యులు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది సునీత, మాయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బాలాజీ కాంబ్లే, కళాశాల సిబ్బంది వెంకటరమణ, పి.ఉదయ్ కుమార్ ఉన్నారు.

ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-తలమడుగు

ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణరావును సోమవారం జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన రామకృష్ణ రావు జిల్లా ప్రజలకు సుపరిచితుడు కావడంతో సేవలు అందించిన జ్ఞాపకాలను చర్చించుకున్నారు. ఇందులో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ఆనందరావు పటేల్, ఎంపీటీసీలు రమేష్ రెడ్డి, వెంకన్న యాదవ్, దివ్య మాధవ్, కమలాకర్, సీనియర్ నాయకులు ఈ.ప్రకాష్ రావు, నారాయణ ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం ఎంపిడిఓ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ పుష్పలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి సంభందిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందించిన ఎస్సై

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాలకు చెందిన సకర్వల్ రాధేశ్యాం సెల్‌ఫోన్ పది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఎస్సై రాము సీఈఐఅర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి రెండు రోజుల్లో సెల్ ఫోన్ గుర్తించారు. సోమవారం యువకుడికి సెల్ ఫోన్ అందించారు.

తిరుగుప్రయాణంలో మెస్రం వంశీయులు



నవతెలంగాణ-ఉట్నూర్

కేస్లాపూర్ నాగోబా అభిషేకానికి మహా పూజకు పవిత్రమైన గంగాజలం కలమడుగు నుండి తిరుగుప్రయాణంలో ఉట్నూర్‌కు చేరుకున్న మెస్రం వంశీయులు చేరుకున్నారు. సోమవారం ఎంపీపీ పంద్రం జైవంత్ రావు స్వాగతం పలికి అల్పాహారం అందించారు. తెల్ల వస్త్రాలు ధరించుకొని నియమనిబంధనలతో కఠోరమైన దీక్షతో పాదయాత్రగా బయలుదేరారు. ఆదివాసీ సాంస్కృతిక ఆచారాలను మర్చిపోకుండా ముందు తరాలకు తెలియపర్చాలని ఎంపీపీ సూచించారు.

అవకాశం ఇస్తే ఎంపీగా పోటీ చేస్తా

నవతెలంగాణ-బోథ్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ అవకాశం ఇస్తే ఎంపీగా పోటీ చేస్తానని ఆ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ నాయకులను కలిశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్ద మెజార్టీతో గెలవబోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లెపూల సత్యనారాయణ, నాయకులు షాకిర్, అబుద్, మహమ్మద్, సుమేర్ పాషా పాల్గొన్నారు.

ఖైరిలో ఉపాధిహామీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని ఖైరే గ్రామంలో ఈజీఎస్ సిబ్బంది ఉపాధి హామీ పనులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ తులసి రామ్ మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు 100 రోజులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలాజీ, ప్రఫుల్, అంబాజీ, రామయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య దంపతుల చేయూత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని కొలం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్య దంపతులు చేయూతనిచ్చారు. ప్రతి రోజు స్టేడియంలో కాళ్లకు షూస్ లేక హాకీ క్రీడా ప్రాక్టీస్ చేసే పేద విద్యార్థులను గమనించిన డాక్టర్ సంజయ్ గుజరాతి, లీనా గుజరాతి వైద్య దంపతులు విద్యార్థులకు షూస్‌లను సోమవారం పంపిణీ చేసి ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, హెచ్ఎం నారాయణ, ప్రమోద్ కుమార్ ఖత్రి, సిబ్బంది ఉన్నారు.

బదిలీపై వచ్చిన సీఐకి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రానికి బదిలీపై వచ్చిన నూతన సీఐ రహీమ్ పాషాను నాగల్‌కొండ సర్పంచ్, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునిత నారాయణ్, రాథోడ్ జలేందర్, షేక్ ఇనుష్, బంజారా యువసేన మండల అధ్యక్షుడు జాదవ్ దత్త, జాదవ్ సచిన్ ఉన్నారు.